క్రీడా దుస్తులు అందజేత

జూలపల్లి, జూన్ 6: జూలపల్లిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వాలీబాల్ ఉచిత వేసవి శిక్షణ శిబిరం క్రీడాకారులను ప్రోత్సహించడానికి పూర్వ విద్యార్థులు ముందుకు వచ్చారు. ఈ క్రమంలో శుక్రవారం మల్లెత్తుల రాజు జ్ఞాపకార్థం బాల్య మిత్రులు శుక్రవారం 50 మంది ఆటగాళ్లకు 50 టీషర్టులు, 50 జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా వారికి క్రీడాకారులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కోచ్ కూసి రాకేశ్, వాలీబాల్ క్రీడాకారులు కోడూరి రాజశేఖర్, ఆవుల రాజు, మాను పాటి సురేశ్, చేపూరి మహేశ్, కేతన్, దాడి అజేయ్, అరవింద్ పాల్గొన్నారు.

PUBLIC NOTICE

My client by name Sodari Sravan Kumar, S/o. Sodari Gattaiah, Age: 32 years. Occ: S.C.C.L. Employee, R/o. H no 14-3-175, jawarnagar, Vittal Nagar, Godhavarikhani Mdl: Ramagundam. Dist Peddapally, he has lost his land original registered link Document No. **6694/2019, Dt. 09-05-2019,** which is registered before SRO Mancherial, is lost when he was traveling from Mancherial to Gadhavarikhani, he tried to trace out the same but in vain. If any one finds the above said document, they shall have handover the same to me. He approaches State Bank of India, Garimilla, Branch, Mancherial for obtaining loan and also anyone is having any objections about the property covered under Register Sale Deed inform to the below address within one week from the date of publication otherwise the Bank will proceed further.

SCHEDULE OF PROPERTY

House bearing no. 28-228/19-31/A/1 in plot no.1 an extent of 162 Sq. Yds situated in Sy. No. 324/4 of Garmilla Shivar, within the limits of Mancherial Municipality, Md Mancherial, Dist. Mancherial
BOUNDARIES: East : Land of B. Ramulu
West: 20-0 Feet Road.,North: Land of B.shankar, South: Plot no. 2

Sd/- **N.KAMALA MANOHAR RAO**
Advocate
4-197, Near LIC Office, Mancherial.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, 1) Sri Ganta Chinna Kanukaiah S/o Ramulu, Age: 38 years, occ: Business, R/o. H.No. 4-33/D, Gundaram(V), Kamanpur(M), Peddapally(D), 2) Sri Narravulla Komaraiah S/o Jannaiah, Age: 27 years, occ: Business, R/o. H.No. 2-41/1, Gundaram (V), Kamanpur (M), Peddapally (D), situated at Rangampally(V) (code. 2016016) Municipality Peddapalli, Mandal Parishad Peddapalli District Peddapally, within Registration District Karimnagar and Sub District Peddapalli All that the part parcel of open plot in Sy.No. 123 to an extent of 327.75 Sq.yards to 274.14 Sq.Meters Beside H.No. 1-71 is Bounded by,

North: House of Prabhakar Reddy
South: H.No. 1-71 of Ch. Kaniki Reddy
East: Compound Wall of Temple
West: 9'-0 wide Road

కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు: Sd/- **పిన్నింటి అశోక్,** అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వానిరాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

★I, NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy has Married Nagula Naresh, Residing at H.No. 2/40/8/A/1, Block B, Plot No. 8, Theegalaguttapally, Karimnagar-505 001. I have Changed My Name from NADIMETLA LATHA, D/o. Nadimetla Swamy to NAGULA PADMA, W/o. Nagula Naresh.
NT-343048

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

పెద్దపల్లికి మాస్టర్ ప్లాన్ ఉన్నట్టా? లేనట్టా?

పెద్దపల్లి, జూన్4: ప్రణాళికా బద్ధంగా పట్టణ సమగ్రాభివృద్ధి కోసం రాబోయే 20 ఏళ్ల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపల్లి మాస్టర్ ప్లాన్ రూపొందించారు. 2019 ఏప్రిల్ 12న డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ కాగా, ఫైనల్ అప్రూవల్ రాలేదని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. అయితే అప్పటి నుంచి ఇప్పటి వరకు మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టకుండా కేవలం ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లింపులకు మాత్రమే అమలు చేయడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తున్నాయి. పెద్దపల్లి పట్టణ పరిధి సరిహద్దు చుట్టూ 200 ఫీట్ల వెడల్పుతో రింగ్ రోడ్డును ఏర్పాటు చేశారు. ఆ రోడ్డులో ప్రభావితమయ్యే సర్వే నంబర్‌లోని మొత్తం భూమిని ప్రొహిబిటెడ్ జాబితాలో పెట్టారు. దీంతో వందలాది ప్లాట్స్ క్రమబద్ధీకరణకు నోచుకొని దుస్థితి ఏర్పడింది. పెద్దపల్లి మున్సిపాలిటీకి మాస్టర్ ప్లాన్ ఉన్నట్టా? లేనట్టా? అనే గందరగోళ పరిస్థితి నెలకొందని రింగ్ రోడ్డు హద్దులు గుర్తించి, రోడ్డులో ఎఫెక్ట్ కానీ ప్లాట్స్‌ను క్రమబద్ధీకరించాలని ప్లాట్స్ యజమానులు డిమాండ్ చేస్తున్నారు.

పెద్దపల్లి పట్టణ వ్యూ

రింగ్ రోడ్డు ఇలా...

పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ వద్ద రాజీవ్ రహదారి వద్ద నుంచి రింగ్ రోడ్డు ప్రారంభమై పెద్దపల్లి మండలంలోని పెద్దకల్వల, నిమ్మనపల్లి, నిట్టూరు, తుర్కలమద్దికుంట, బొం పెల్లి, బంధంపల్లి, అప్పన్నపేట, గొల్లపల్లి, రాఘవపూర్, గౌరెడ్డిపేట, హన్మంతునిపేట, రాంపెల్లి, చీకురాయి, కొత్తపల్లి, పెద్దబొంకూరు గ్రామాల శివారులను కలుపుతూ పెద్దపల్లి మున్సిపల్ పరిధిలో 200ఫీట్ల వెడల్పుతో రింగ్ రోడ్డును నిర్మించాలని మాస్టర్ ప్లాన్‌లో పొందుపరిచారు.

క్రమబద్ధీరించిన అధికారులు..

రింగ్ రోడ్డు పరిధిలో ప్లాట్లు ప్రొహిబిటెడ్ జాబితాలో ఉన్నాయని మున్సిపల్ అధికారులు క్రమబద్ధీకరించడం లేదు. ప్లాట్ ఓనర్లు మూడు నెలలుగా మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అసలు రింగ్ ఉందనే విషయమే మాకు తెలియదని, ప్రజాభిప్రాయసేకరణ చేయలేదని సదరు ప్లాట్ యజమానులు ఆరోపిస్తున్నారు. 2019లో డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ వస్తే ఆరేళ్లు గడిచినా ఫైనల్ మాస్టర్ ప్లాన్ ఎందుకు అప్రూవల్ కాలేదని ప్రశ్నిస్తున్నారు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

మాస్టర్ ప్లాన్‌పై అనుమానాలు..

పెద్దపల్లికి మాస్టర్ ప్లాన్ ఉందా? ఉంటే దాని ప్రకారం అభివృద్ధి జరుగుతుందా? 200 ఫీట్ల వెడల్పు గల రింగ్ రోడ్డు పరిధిలో కొన్ని నూతన భవనాలు నిర్మాణాలు జరుగుతున్నాయని, వాటికి ఎవరు, ఎట్లా అనుమతులు ఇచ్చారో చెప్పాలని మున్సిపల్ అధికారులను అడిగితే మా హయంలో మాస్టర్ ప్లాన్ తమ హయంలో రూపొందించబడేలేదని, మేము అనుమతి ఇవ్వలేదని ప్రస్తుత అధికారులు చెబుతున్నట్లు బాధిత ప్లాట్ యజమానులు వాపోతున్నారు. రింగ్ రోడ్డులో ఎఫెక్ట్ అయ్యే స్థలంలో కూడా నూతన భవనాలు నిర్మాణం అవుతున్న పట్టించుకోని అధికారులు....కేవలం ఎల్ఆర్ఎస్‌కు మాత్రమే మాస్టర్ ప్లాన్ తెర మీదకి తేవటం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ అప్రూవల్

2019 ఏప్రిల్ 12న డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ అప్రూవల్ అయింది. ఇంకా ఫైనల్ అప్రూవల్ రాలేదు. డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్‌లో 200 ఫీట్ల రింగ్ రోడ్డులో ఉంది. ఆ రోడ్డులో ఎఫెక్ట్ అయ్యే సర్వే నంబర్లలోని ప్లాట్స్‌ను క్రమబద్ధీకరించడం లేదు.

ఆకుల వెంకటేశ్,
మున్సిపల్ కమిషనర్, పెద్దపల్లి

అధికారులు తనిఖీకి వస్తున్నారని ..

మూసి ఉన్న రేషన్ దుకాణం

- అర్ధంతరంగా షాపులు మూసివేసిన రేషన్ డీలర్లు

కోల్‌సిటీ, జూన్ 6: రామగుండం నగరంలోని పలు రేషన్ దుకాణాలను శుక్రవారం సర్వర్ డౌన్ పేరుతో అర్ధంతరంగా మూసివేశారు. ఉదయం ఎప్పటిలాగే దుకాణాలు తెరిచిన డీలర్లు కొద్ది సేపటికే సర్వర్ డౌన్ అంటూ లబ్ధిదారులను మరుసటి రోజు రమ్మని పంపించి పలాయనం చిత్తగించారు. ఐతే శుక్రవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్, పౌర సరఫరాల శాఖ అధికారులు తనిఖీల కోసం వస్తున్నారన్న సమాచారం ముందే లీక్ కావడంతోనే డీలర్లు ఒక్కసారిగా బంద్ పెట్టి ఉడాయించినట్లు తెలుస్తోంది. పారిశ్రామిక ప్రాంతంలోని రేషన్ దుకాణాలలో తూకంలో మోసం జరుగుతున్నట్లు ఫిర్యాదులు రావడంతో రామగుండం తహసీల్దార్ పై అధికారులకు నివేదించారు. దీనితో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గోదావరిఖనిలోని రేషన్ దుకాణాలను తనిఖీ చేయడానికి వస్తుండడంతో సమాచారం తెలుసుకున్న డీలర్లు సర్వర్ డౌన్ సాకుతో బంద్ పెట్టి జారుకున్నట్లు తెలిసింది. కాగా, సన్నబియ్యం దేవుడెరుగు..మూడు నెలల బియ్యం కోసం లబ్ధిదారులు ముప్పు తిప్పలు పడుతున్నారు. ఇందుకు ఆరుసార్లు థంబ్ వేయాల్సి వస్తుంది. ఒక్కో లబ్ధిదారుడికి సుమారు అరగంట సమయం తీసుకుంటుంది. దీనితో మిగతా లబ్దిదారులు దుకాణం బయటే నిలబడి అలసి సొలసిపోతున్నారు.మొదటి మూడు రోజులు సక్రమంగానే బియ్యం పంపిణీ చేసిన డీలర్లు ఇక నాలుగో రోజు నుంచి ఒక్కొక్కరుగా నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. కొన్ని దుకాణాల్లో డీలర్లు తూకంలో మోసాలకు పాల్పడుతున్నారు. గురువారం ఒక డివిజన్‌లో డీలర్ మోసం చేస్తున్నాడని లబ్ధిదారులు గొడవకు దిగారు.

తనిఖీలు జరుగుతున్నాయి..:

రేషన్ డీలర్లు తూకంలో మోసాలకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. వాటికి చెక్ పెట్టేందుకు పౌర సరఫరాల శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు క్షేత్ర స్థాయిలోకి వెళ్లి తనిఖీలు జరుపుతున్నారు. ఎక్కడ మోసంకు పాల్పడినా తగిన చర్యలు తప్పవు.

ప్రసాద్, రామగుండం తహసీల్దార్

భూ సమస్యల పరిష్కారానికి కృషి

కాల్వశ్రీరాంపూర్, జూన్6: భూ సమస్యలపై వచ్చిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మండలంలోని పెగడపల్లిలో శుక్రవారం జరిగిన భూభారతి రెవెన్యూ సదస్సును కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మాట్లాడుతూ రేవెన్యూ సదస్సుల్లో వచ్చిన ధరఖాస్తులను త్వరగా ఫీల్డ్ విజిట్ చేసి పూర్తి చేసి పరిష్కరించాలన్నారు. వచ్చిన ధరఖాస్తులలో విచారణ పూర్తయిన వాటిని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి దరఖాస్తుకు వాటి పూర్తి వివరాలు తీసుకోవాలని, భూభారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. తహసీల్దార్ జగదీశ్వర్‌రావు, డీటీ శంకర్, సిబ్బంది ఉన్నారు.

పెద్దపల్లి రూరల్, జూన్ 6: మండలంలోని చీకురాయి, మూలసాల, సబ్బితం(గట్టు సింగారం) గ్రామాల్లో శుక్రవారం భూభారతిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించారు. మండలంలోని మూలసాలలో నిర్వహిస్తున్న సదస్సును కలెక్టర్ కోయ శ్రీహర్ష సందర్శించారు. తహసీల్దార్, అధికారులు, ప్రజలను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ దండిగ రాజయ్య యాదవ్, నాయబ్ తహసీల్దార్లు విజేందర్, రవిందర్ ఆర్ఐలు భానుకుమార్, వెంకటరాజిరెడ్డితో సిబ్బంది,పాల్గొన్నారు.

జ్యోతినగర్, జూన్ 6: ఎన్టీపీసీ పట్టణ పరిధి మూడో డివిజన్ పరిధి మేడిపల్లి రైతువేదికలో శుక్రవారం భూభారతిలో భాగంగా రామగుండం మండల రెవెన్యూ సదస్సు జరిగింది. వ్యవసాయ భూమి కలిగి పాత పాస్ బుక్ కలిగిన రైతులు భూభారతిలో ఆన్‌లైన్ నమోదు, ఇతర రైతు సమస్యలపై రైతులు ధరఖాస్తూలు సమర్పించారు. ఇక్కడ రామగుండం తహశీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీపాద ఈశ్వర్, కోటేశ్వర్‌రావు, ఆర్ఐలు సంపత్‌కుమార్, రాజేందర్, ఇంతియాజ్, కాంగ్రెస్ నాయకులు ఈదునూరి మల్లేశ్, మడిపల్లి మల్లేశ్, ఎండీ అసీఫ్‌పాష, భరత్‌గౌడ్, అవినాశ్, మడ్డి చంద్రయ్య, తదితరులు ఉన్నారు.

సుల్తానాబాద్ రూరల్,జూన్6: తొగర్రాయి, దుబ్బపల్లిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించినట్లు తహసీల్దార్ బషిరొద్దీన్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాకేశ్, ఆర్ఐలు వినోద్, సమ్మయ్య, రెవెన్యూ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

పోలీస్ పహరాలో సదస్సులు

ధర్మారం,జూన్6: మండలంలో రెవెన్యూ సదస్సులు పోలీసు పహరాలో సాగుతున్నాయి. శుక్రవారం లంబాడి తండా (బీ), రామయ్యపల్లిలో సదస్సులు జరిగాయి. ఒక్కో గ్రామంలో ఇద్దరు పోలీసు సిబ్బంది చొప్పున సదస్సుల్లో బందోబస్తుగా ఉన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య సదస్సులు నిర్వహించడమేంటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. లంబాడి తండా (బీ)లో 51, రామయ్యపల్లిలో 38 దరఖాస్తులు వచ్చినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ ఉదయ్ కుమార్ తెలిపారు.

కమాన్‌పూర్, జూన్ 6: మండలంలోని జూలపల్లి జీపీ ఆవరణలో భూభారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో తహసీల్దార్ వాసంతి దరఖాస్తులు స్వీకరించారు. ఇక్కడ సీనియర్ అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్లు. గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

యాసంగిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

- మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్

మంథని, జూన్ 6: మంథని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యాసంగిలో రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు చేసినట్లు మంథని పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్ తెలిపారు. మంథనిలోని సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోనే మంథని పీఏసీఎస్ ఐదేళ్లుగా అత్యధిక స్థాయిలో కొనుగోళ్లు జరుపుతూ వస్తున్నదన్నారు. ఈ యాసంగి సీజన్‌లో మంథని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 35 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 5148 మంది రైతుల నుంచి 4,26,860 క్వింటాళ్లు సేకరించినట్లు తెలిపారు. రూ.98,46, 11, 472 వ్యాపారం చేశామన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు, కలెక్టర్ కోయ శ్రీహర్ష, అధికారులకు సంఘపాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు, రైతులు, హమాలీలు, సంఘ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సీఈవో అశోక్ కుమార్, సంఘ పాలకవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ

పెద్దపల్లి రూరల్, జూన్ 6: పెద్దపల్లి మండలంలోని దేవునిపల్లి శ్రీ లక్ష్మీనృసింహాస్వామి దేవాలయంలో ధ్వజస్థంభ ప్రతిష్ఠ మహోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. గత నాలుగు రోజులుగా జరుగుతున్న పూజా కార్యక్రమాల్లో భాగంగా చివరి రోజైన శుక్రవారం ధ్వజస్తంభాన్ని పూజాలరుల వేద మంత్రోచ్చారణల మధ్య అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి హాజరై పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ధ్వజస్థంభానికి పూజల అనంతరం భారీ క్రేన్ సహాయంతో దేవాలయ ఆవరణలో గర్భగుడికి ఎదురుగా ప్రతిష్ఠించారు. కార్యక్రమానికి దేవాదాయ ధర్మాదాయ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ నాగిని సుప్రియ, పరిశీలకులు సత్యనారాయణ, ఈవో ముద్దసాని శంకరయ్య, దేవాలయ కమిటీ చైర్మన్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ అధికారుల మెరుపు దాడులు

ముత్తారం, జూన్ 6: ఖమ్మంపల్లి, సందరెల్లి, జిల్లెల్లపల్లి, అడవి శ్రీరాంపూర్ గ్రామాలలో నాటు సారాయి తయారీ చేస్తూ అమ్మకం చేస్తున్నారనే సమాచారం మేరకు ఎక్సైజ్ శాఖ అధికారులు మెరుపు దాడులు నిర్వహించి అడవి శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి సరిహద్దు అటవీ ప్రాంతంలో నాటు సారా తయారీ కోసం సిద్ధంగా ఉంచిన ఇప్పపువ్వు, బెల్లం పానకం సుమారు 200 లీటర్లను ధ్వంసం చేశారు. అనంతరం గతంలో ఓడేడు, అమరాబాద్ ప్రాంతాలలో నాటు సారాయి అమ్మకాలు జరుపుతూ పట్టుబడిన ఇద్దరు వ్యక్తులను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాకేష్ కుమార్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా నాటు సారాయి అమ్మిన, రవాణా వేసిన, తయారు చేసిన ఆ వ్యక్తులపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి బైండోవర్ చేసి అట్టి వ్యక్తులను ఒక సంవత్సర కాలం పాటు జైలుకు పంపడం లేదా ఒక లక్ష రూపాయలు జరిమానా విధించబడునని హెచ్చరించారు. ఇక్కడ ఎస్సై సాయి కుమార్, సిబ్బంది రాజేందర్, శ్రీను, రఘురాం, రవి పాల్గొన్నారు.

అర్ధరాత్రి సీపీ పర్యటన

జ్యోతినగర్/ ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: రామగుండం సీపీ అంబర్ కిషోర్‌ఝా గురువారం అర్ధరాత్రి గోదావరిఖని పట్టణం, రామగుండ రైల్వేస్టేషన్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టారు. రామగుండం రైల్వే సిబ్బంది, షాప్‌ల యాజమాన్యం, ప్రయాణికులతో మాట్లాడారు. శాంతిభద్రత పరిరక్షణలో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీసు పెట్రోలింగ్ పనితీరును సీపీ పరిశీలించారు. మద్యం, వ్యాపార దుకాణాలు అనుసరిస్తున్న నిబంధనల అమలును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, రవీందర్, ఎస్ఐ సంధ్యారాణి ఉన్నారు.

ఉపాధ్యాయుల బడిబాట ప్రతిజ్ఞ

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గోదావరిఖనిలోని ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట ప్రతిజ్ఞ చేశారు. అనంతరం బస్టాండ్‌కాలనీ, మార్కండేయకాలనీల్లో ఇంటింటా ప్రచారంతో సర్వేచేసి బడీడు పిల్లల వివరాలను సేకరించారు. వారి తల్లిదండ్రులకు పాఠశాల వసతులపై అవగాహన కల్పించారు. ఇక్కడ హెచ్ఎం భూమయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్, జూన్6: కూనారం తో పాటు పలు గ్రామాల్లో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఎంతవో మహేశ్ కూనారంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థుల తల్లిదండ్రులను కలిశారు. అనంతరం పాఠశాలలో సమావేశం నిర్వహించారు.

రామగిరి, జూన్ 6: బేగంపేటలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. హెచ్ఎం రాంకిషన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అంతర్గాం, జూన్ 6: మూర్మూర్ ప్రభుత్వ పాఠశాలలో జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, హెచ్ఎం కే బాలేశ్‌రెడ్డి ఉపాధ్యాయులు ఉన్నారు.

హోంగార్డు కుమారునికి సాయం

ఫర్టిలైజర్‌సిటీ, జూన్ 6: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతున్న హోంగార్డు దుర్గ్యాల తిరుపతి కుమారుడు దుర్గ్యాల అరుణ్‌కు పోలీసు అధికారులు, సిబ్బంది శుక్రవారం రూ. 80వేలు సాయం అందజేసి అండగా నిలిచారు. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్సపొందుతున్న అరుణ్‌ను రామగుండం కమిషనరేట్ ఎంటీఎం ఆర్ఐ మల్లేశం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు అండగా భరోసా కల్పించారు. ఎంటీ వింగ్ నుంచి రూ. 27,500, ఏఆర్ విభాగం నుంచి రూ.32వేలు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా పోలీసు గ్రూప్ నుంచి సేకరించి రూ.17,500, ఆర్ఐ మల్లేశం రూ. 3000 చొప్పున మొత్తం రూ.80వేలు దుర్యాల తిరుపతి రజితకు అందజేశారు. ఇక్కడ సిబ్బంది మైకాంత్, ఎర్ని రాజయ్య ఉన్నారు.

రామగుండం మేయర్ రిజర్వేషన్ మార్చే కుట్ర

కోల్‌సిటీ, జూన్ 6: రామగుండం నగర పాలక సంస్థ మేయర్ స్థానం రిజర్వేషన్‌ను మార్చేందుకు కుట్ర జరుగుతున్నదని, అందులో భాగంగానే ఇటీవల వార్డుల పునర్విభజనలో దళితుల ఓట్లనే గల్లంతు చేశారని దళిత సంఘాల నాయకులు, బీఆర్ఎస్ సమన్వయ కమిటీ సభ్యుడు నీరటి శ్రీనివాస్ ప్రకటనలో ఆరోపించారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధికంగా 46వేల దళితుల ఓట్లు ఉండటంతో మేయర్ పదవి ఎస్సీ రిజర్వేషన్‌గా కొనసాగుతూ వస్తున్నదని, కానీ ఈసారి మేయర్ రిజర్వేషన్‌ను మార్చేందుకు కుట్ర పూరితంగానే డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారు చేయించినట్లు అనుమానం కలుగుతుందని పేర్కొన్నారు. ఈ విషయంలో దళితులంతా పార్టీలకు అతీతంగా ఒక తాటిపైకి వచ్చి మేయర్ స్థానం యథావిధిగా ఎస్సీలకే కేటాయించేలా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రమాద రహిత నెలగా చేసుకోవాలి

గోదావరిఖని, జూన్ 6: జీడీకే ఓసీపీ 5ను ఈ జూన్ నెలలో ప్రమాదరహిత నెలగా చేసుకోవాలని రామగుండం రీజియన్ సేఫ్టీ జీఎం మధుసూదన్ పేర్కొన్నారు. శుక్రవారం ఓసీపీ 5లో జరిగిన ప్రత్యేక భద్రత అవగాహన సదస్సులో జీఎం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు విధుల్లో తీసుకోవాల్సిన రక్షణ సూత్రాలను వివరించారు. ఇక్కడ ఆర్జీ-1 సేఫ్టీ ఆఫీసర్ ఎస్ సాయి ప్రసాద్, ఓసీపీ 5 ప్రాజెక్టు ఆఫీసర్ కే చంద్రశేఖర్, ఆఫీషియటింగ్ మేనేజర్ పొనుగోటి శ్రీనివాస్,అధికారులు గంధం రాములు, ఆప్ లోడింగ్ ఇన్‌చార్జి మహేశ్, బేస్ వర్క్‌షాప్ ఇన్‌చార్జి, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాసు ఉన్నారు.

సంతాపం

గోదావరిఖని, జూన్ 6: ఇటీవల మృతిచెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ సంస్మరణ సభ శుక్రవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ప్రెస్‌క్లబ్ ఆడిటోరియంలో నిర్వహించారు. మునీర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు కుమార్, శ్యామ్, సీనియర్ జర్నలిస్టులు ఎస్ కుమార్, వంశీ, మాదాసు రామ్మూర్తి, కేఎస్ వాసు, నాయకులు ఉన్నారు.

పురుగుల మందు తాగి ఒకరి ఆత్మహత్య

సుల్తానాబాద్ రూరల్,జూన్ 6: కనుకుల గ్రామపంచాయతీ పరిధిలోని మారుతినగర్‌కు చెందిన యామ సదయ్య(55) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సదయ్య పాలేరుగా పని చేస్తు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. భార్య అనారోగ్యాని గురవడంతో అప్పు చేసి వైద్యం చేయించాడు. మెరుగపడక పోవడంతో మనస్తాపానికి గురై శుక్రవారం గ్రామశివారులోని వ్యవసాయ పంట పొలాల వద్ద పురుగుల మందు తాగాడు. గమనించిన స్థానికులు వెంటనే సుల్తానాబాద్ ప్రభుత్వ దవఖానకు తరలించారు. చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మృతి చెందాడు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

ధర్మారం,జూన్6: నర్సింగాపూర్ శివారులో ఓ వ్యక్తి అక్రమంగా నిల్వ చేసిన ఇసుక డంప్‌ను శుక్రవారం రెవెన్యూ సిబ్బంది గుర్తించారు. ఇసుక అక్రమంగా నిల్వ చేసినట్లు రెవెన్యూ అధికారులకు సమాచారం అందడంతో ఆర్ఐ-1 వరలక్ష్మీ పోలీస్ సిబ్బందితో అక్కడికి వెళ్లి గ్రామ శివారులో ఇసుక డంప్‌ను గుర్తించారు. ట్రాక్టర్‌తో పాటు ఇసుకను పట్టే యంత్రాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ తెలిపారు.

సింగరేణిలో ప్రమాద బీమా ఆదర్శం

చెక్కు అందజేస్తున్న సింగరేణి డైరెక్టర్లు

- సీఎండీ బలరామ్
- మృతుడి కుటుంబానికి రూ. కోటి బీమా చెక్కు అందజేత

గోదావరిఖని, జూన్ 6: ప్రమాద బీమా పథకం అమలులో దేశానికే ఆదర్శంగా సింగరేణి నిలుస్తున్నదని సింగరేణి సీఎండీ బలరామ్ పేర్కొన్నారు. మణుగూరుకు చెందిన ఈపీ ఆపరేటర్ మూల్‌చంద్ విశ్వకర్మ ప్రమాదంలో మృతిచెందగా శుక్రవారం కొత్తగూడెం ప్రధాన కార్యాలయంలో సింగరేణి డైరెక్టర్లు మృతుని కార్మికుడి భార్య హరిదేవి విశ్వక